ఎన్టీఆర్ నగర్ పార్కులో

## మౌలిక వసతులు పూర్తి చేయండి

ప్రజలకు అందుబాటులోకి తేవండి

కమిషనర్ సూర్యతేజ

వివరాలు 02లో




నేటి దినపత్రిక

# సూర్య

18 వ వసంతంలోకి

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

గురువారం | 20 ఫిబ్రవరి 2025 | పేజీలు 8


ముస్లింల సంక్షేమం

# టీడీపీతోనే సాధ్యం



నెల్లూరు, మేజర్‌న్యూస్ :

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముస్లింల పక్షపాతి అని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కొడవలూరు మండలం రేగడిచెలిక వద్ద ఈనెల 22 నుంచి జరగనున్న తబ్లిగ్ జమాత్ రాష్ట్రస్థాయి ఇస్తిమా ఏర్పాట్లను రాష్ట వక్ఫ్‌బోర్డు అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌తో కలిసి ఆమె పర్యేక్షించారు. ఏర్పాట్ల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి దాదాపు రెండు లక్షలకు పైగా భక్తులు పాల్గొనే ఇస్తిమా గ్రౌండ్‌లో టెంట్లు, స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. ఇస్తిమా నిర్వహణకు సంబంధించి జేసీబీలతో గ్రౌండ్ క్లియరెన్స్, శానిటేషన్, స్నానపానాదులకు టాంకర్లతో నీటి సరఫరా, లక్షలాది భక్తులకు -మిగతా 2లో



- వీపీఆర్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపిన ఇస్తిమా నిర్వాహకులు
- తబ్లిగ్ జమాత్ రాష్ట్రస్థాయి ఇస్తిమాకు వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా మౌలిక సదుపాయాలు
- భద్రతా చర్యలలో భాగంగా వీపీఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో సీసీ కెమెరాలు, వాకీ టాకీలు
- ఎలక్ట్రిసిటీ, ఫైర్, పోలీసు తదితర శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో ఇస్తిమా నిర్వహణకు ఆటంకం లేకుండా చూడాలి
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

పోలీస్ వ్యవస్థను కించపరిచిన

## జగన్‌పై కేసు నమోదు చేయాలి

నుడా చైర్మన్ కోటంరెడ్డి డిమాండ్



వివరాలు 05లో

## ప్రతి ఇంట్లో ఆత్మీయత .. ఆప్యాయత !

కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డికి అపూర్వ స్వాగతం పలికిన కాకుపల్లి గ్రామ ప్రజలు



లోపల పేజీలో

## ఎవరూ భయపడద్దు..

ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా

పొదలకూరు, వెంకటాచలం పర్యటనలో మాజీ మంత్రి కాకాణి



నెల్లూరు, మేజర్‌న్యూస్ :

ఈ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరూ ఇబ్బందులు పడుతున్నారని, ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు కాకాణి గోవర్ధనరెడ్డి పేర్కొన్నారు. బుధవారం సర్వేపల్లి నియోజకవర్గం పొదలకూరు, వెంకటాచలం మండలాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన దృష్టికి ఆయా మండలాల ప్రజలు, వైసీపీ కార్యకర్తలు గోడును వెల్లబోసుకున్నారు. జగనన్న ప్రభుత్వంలో రైతుల దగ్గర పొలాలు కొని, లేఔట్లు వేసి తమకు ఇళ్ల ప్లాట్లు కేటాయిస్తే, తెలుగుదేశం పార్టీ వారు దౌర్జన్యంగా ఆక్రమిస్తున్నారని బాధితులు వాపోయారు. వైసీపీ ప్రభుత్వంలో మంజూరై తమకు వస్తున్న పెన్షన్లను బలవంతంగా నిలిపివేశారంటూ వృద్ధులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించిన ధాన్యాన్నికి గిట్టుబాటు ధర లేదంటూ రైతులు వాపోయారు. అనంతరం మాజీ మంత్రి కాకాణి మాట్లాడుతూ.. టీడీపీ -మిగతా 2లో

మార్కెట్ నిర్మాణంతో బుచ్చి పట్టణ

## ట్రాఫిక్ సమస్యకు చెక్

- బుచ్చి పట్టణ రోడ్డు మార్జిన్ వ్యాపారస్తులకు న్యాయం చేస్తా
- బాలికల పాఠశాల వద్ద ఉదయం సాయంత్రం మహిళా పోలీస్ బీట్ ఏర్పాటు చేయండి
- చెన్నూరు రోడ్డులో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడంలో సహకరించండి
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



బుచ్చిరెడ్డిపాళెం, మేజర్‌న్యూస్ : బుచ్చిరెడ్డిపాళెం పట్టణం చెన్నూరు రోడ్డులోని ఆటోస్టాండ్‌ను గిరిజ హాలు వద్దకు తరలించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. బుచ్చి పట్టణంలోని వైఎస్ ఆర్ విగ్రహ కూడలిలోను అటు చెన్నూరు రోడ్డు వైపున రోడ్‌మార్జిన్ వ్యాపారస్తులతో ఆమె మాట్లాడారు. ట్రాఫిక్‌కు అంతరాయం -మిగతా 2లో

# ఎన్టీఆర్ నగర్ పార్కులో మౌళిక వసతులు పూర్తి చేయండి

## ప్రజలకు అందుబాటులోకి తేవండి - కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలోని 11వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ ప్రాంతంలోని మూడు జండాల సెంటర్ వద్ద ఉన్న ప్రజాపార్కులో గ్రౌండ్ లెవెలింగ్ పూర్తి చేసి, క్రీడా సామాగ్రి, ఫుట్‌పాత్, పచ్చదనం, ఆర్చి నిర్మాణం, పెయింటింగ్, వ్యాయామం పరికరాలు, బెంచీల ఏర్పాటు, మొక్కల పెంపకం తదితర మౌలిక వసతులను కల్పించి త్వరితగతిన ప్రజల కు అందుబాటులోకి తేవాలని కమిషనర్ సూర్య తేజ అధికారులను ఆదేశించారు. 20 లక్షల రూపాయల నిధులతో పార్కులో అవసరమైన అన్ని వసతులను కల్పించి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 11వ డివిజన్ ఎన్టీఆర్ నగర్, నిర్మలా నగర్, వెంగమాంబ నగర్ 1, 2, ఎస్‌వీజీఎస్ కళాశాల మైదానం తదితర ప్రాంతాలలో కమిషనర్ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. డ్రైను కాలువలలో పూడికతీత పనులు, సిల్టు ఎత్తివేత పనులను క్రమం తప్పకుండా నిర్వహించాలని, రోడ్లపై ఉంచరాదని సూచించారు. ఎస్‌వీజీఎస్ కళాశాల సమీపంలోని మేజర్ డ్రైను కాలువను పీఎంఎక్స్ మిషన్ వాహనం ద్వారా శుభ్రం చేయించాలని ఇంజనీరింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. కళాశాల మైదానం సమీపంలో తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్న చెత్త ఏరుకునే వృత్తి వారిని గుర్తించిన కమిషనర్ సంబంధిత ఐటీడీఏ అధికారులతో మాట్లాడి వారికి ప్రత్యామ్నాయ అవకాశాలు కల్పించాలని అధికారులకు సూచించారు. డ్రైన్ కాలువల సమీపంలోని బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు విపరీతంగా పేరుకుని ఉండటాన్ని గమనించిన కమిషనర్ స్థానిక శానిటేషన్ విభాగం సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా డ్రైన్ కాలువపై పాడైపో యిన ఐరన్ గ్రిల్స్ తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలని, కల్వర్టులు ఉన్న చోట ప్రమాదాలు వాటిల్లకుండా సైడ్‌వాల్స్ ఏర్పాటు చేసి డామేజ్ అయి ఉన్న ప్రాంతాల లో మరమ్మతు పనులు చేయించాలని ఆదేశించారు. ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకు ద్వారా కలుషిత నీరు సరఫరా అవుతోం దని స్థానికులు తెలపగా, తాగునీటిని టెస్ట్ చేయించ మని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించి, కమిషనర్ స్వయంగా ఆ నీటిని తాగి చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ నగర్, రాయపు పాలెం ప్రాంతంలో మున్సిపల్ ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేయమని స్థానికులు కోరగా, అందుకు గల అవకాశాలను పరిశీలిస్తామని కమిషనర్ తెలిపారు. డ్రైను కాలువల నిర్మాణంలో లెవలింగ్ పాటించి మురుగునీటి సరఫరాకు ఎలాంటి అంతరాయాలు లేకుండా చూడాలని సూచించారు. డివిజన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల విధుల కేటాయింపు వివరాలను అడిగి తెలుసుకున్నారు. టిడ్కో గృహ సముదాయాలలో పైఅంతస్తులో కేటాయించబడిన తన గృహాన్ని గ్రౌండ్ ఫ్లోర్‌కు మార్చమని ఒక దివ్యాంగురాలు కోరగా, అందుకు స్పందించిన కమిషనర్ వెంటనే మార్పు చేయాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్మోహన్ రావు, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ ఆఫీసర్ ఇనయతుల్లా, డిప్యూటీ ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్ ముజాహిద్దీన్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్టికల్చర్ ప్రదీప్‌కుమార్, టౌన్‌ప్లానింగ్, రెవెన్యూ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు , సిబ్బంది పాల్గొన్నారు.

# పవర్ యూత్ ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్‌కి పాలాభిషేకం

### ప్రగతినగర్‌లో చత్రపతి శివాజీ 496వ జయంతి వేడుకలు

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దర్గామిట్ట మెయిన్‌రోడ్డులోని ప్రగతినగర్ వద్ద చత్రపతి శివాజీ మహారాజ్ 496వ జయంతి వేడుకలు పవర్ యూత్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి. చత్రపతి శివాజీ మహారాజ్ 18 అడుగుల కటౌట్‌కి పవర్‌యూత్ సభ్యులు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి పుష్పాంజలి ఘటించారు. కోగిలి రమేష్ రాజు, ముని వెంకట సూర్య మిత్రుల ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమాలను ప్రారంభించారు. తొలుత శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి, భారీ కటౌట్‌కి పాలాభిషేకం చేశారు. అనంతరం టెంకాయలు కొట్టి, పుష్పాంజలి ఘటించి, బాణాసంచా కాల్చి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా కోగిలి రమేష్‌రాజ్, ముని వెంకట సూర్య మాట్లాడుతూ.. చత్రపతి శివాజీ మహారాజ్ పోరాటమే భారత స్వాతంత్ర సంగ్రామానికి స్ఫూర్తిదాయకమన్నారు. యువత శివాజీ మహారాజ్ ఆశయాలను, ఆదర్శాలను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. విదేశీ మూష్కరులు భారతదేశాన్ని కొల్లగొడుతుంటే తల్లి జిజియా భాయ్ తుల్జాపూర్ భవాని మాత ఆశీస్సులతో వీరోచితంగా ఎదుర్కొని శివాజీ వారికి సింహ స్వప్నంమయ్యారు. ఫిబ్రవరి 19వ తేదీ భారతమాత ముద్దుబిడ్డ మరాఠా యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని పలు కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. నెల్లూరు నగరంలో జరిగే ర్యాలీకి ప్రగతి నగర్ నుంచి పవర్ యూత్ ఆధ్వర్యంలో భారీగా తరలివెళుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కోగిలి సురేష్ రాజు, బాలాజీ, కొండారెడ్డి, శేఖర్, లక్ష్మణ్, వెంకటేష్, బాలయ్య, జగదీష్, హేమంత్, సీహెచ్ బాబు యాదవ్, మనోజ్, సాయి తేజ, చింటూ మరియు పెద్దలు పాల్గొన్నారు.




# మార్కెట్ నిర్మాణంతో బుచ్చి పట్టణ ట్రాఫిక్ సమస్యకు చెక్

*(మొదటి పేజీ తరువాయి)*



కలగకుండా వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. అనంతరం బుచ్చి పట్టణ టీడీపీ కార్యాలయం లోటస్ గ్రౌండ్‌లో చెన్నూరు రోడ్డులో తోపుడు బండ్లపై పళ్ళు, కూరగాయలు అమ్ముకునే వ్యాపారస్తులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రోడ్డు మార్జిన్ వెండర్స్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ విస్తరణలో భాగంగా షాపులు కోల్పోయిన వారికి ఈనెల 25లోపు తాత్కాలిక రేకుల షెడ్లు ఏర్పాటు చేయాలని చైర్ పర్సన్ మోర్ల సుప్రజను ఆదేశించారు. బుచ్చి పట్టణంలో బాలికల పాఠశాలల వద్ద ఉదయం 8 నుంచి 9 గంటల వరకు సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు మహిళా కానిస్టేబుల్స్‌తో స్పెషల్ బీట్ ఏర్పాటు చేయాలని పోలీసులకు సూచించారు. చెన్నూరు రోడ్డులో ఆటోలను నియంత్రించాలని పోలీసులను ఆదేశించారు. బుచ్చి పట్టణంలోని రోడ్ మార్జిన్ వ్యాపారస్థులకు ఆర్టీసీ తరలిస్తే ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం దొరుకుతుందన్న అధికారుల సూచనల మేరకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి.. ఆర్టీసీ బస్టాండ్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో బుచ్చి నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ చైర్మన్లు యరటపల్లి శివకుమార్ రెడ్డి, నస్రీన్ ఖాన్, కౌన్సిలర్లతోపాటు టీడీపీ అర్బన్, రూరల్ మండల అధ్యక్షులు ఎంవీ శేషయ్య, బత్తుల హరికృష్ణ, కోడూరు కమలాకర్ రెడ్డి, మోర్ల మురళి, వింజం రామానాయుడు, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల సంక్షేమం టీడీపీతోనే సాధ్యం



*(మొదటి పేజీ తరువాయి)*

తాగునీటి బాటిల్స్ అందిస్తూ దైవ కార్యానికి సహాయ సహకారాలందిస్తున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. తబ్లిగ్ జమాత్ రాష్ట్రస్థాయి ఇస్తిమాను మతాలకతీతమైన శాంతిసభగా అభివర్ణించారు. ఇస్తిమా నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం రాకుండా చూడాలని ఎలక్ట్రిసిటీ, ఆర్‌డబ్ల్యూఎస్, ఫైర్, శానిటేషన్, పోలీస్ తదితర శాఖల అధికారులను ఆదేశించారు. వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇస్తిమా గ్రౌండ్‌లో ప్రత్యేకంగా ఓ స్టాల్ ఏర్పాటు చేసి భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను పర్యవేక్షిస్తామన్నారు. భద్రతా చర్యలలో భాగంగా వీపీఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో సీసీ కెమెరాలు, వాకీ-టాకీలు అందచేస్తున్నట్లు ఆమె ప్రకటించారు. ముస్లిం మైనారిటీల సంక్షేమానికి పాటుపాడేది ఒక్క తెలుగు దేశం పార్టీయేనన్నారు. మసీదు ఇమాములకు నెలసరి జీతాలతో పాటు రంజాన్ మాసం సందర్భంగా ప్రార్ధనలను దృష్టిలో ఉంచుకొని ప్రతిరోజూ ముస్లిం ఉద్యోగులు గంట ముందే ఇళ్లకు వెళ్లేలా రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందన్నారు. ఇస్తిమా నిర్వాహకులకు స్థానిక టీడీపీ నాయకులు సహకరించాలని సూచించారు. ప్రయివేట్ ఆసుపత్రులు ముందుకొచ్చి ఫస్ట్ ఎయిడ్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ, ఎలక్ట్రిసిటి, ఆర్‌డబ్ల్యూఎస్, ఫైర్, శానిటేషన్, పోలీస్ తదితర శాఖల అధికారులతోపాటు మైనారిటి నాయకులు జాకీర్ షరీఫ్, ఇంతియాజ్, మదీనా ఇంతియాజ్, సాబీర్. జమీర్, జహంగీర్, స్థానిక టీడీపీ నాయకులు సతీష్, కోడూరు కమలాకర్ రెడ్డి, అడపాల శ్రీధర్‌రెడ్డి, బోయపాటి సుధాకర్, కంచర్ల కిషోర్, తువ్వర ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎవరూ భయపడద్దు..



*(మొదటి పేజీ తరువాయి)*

వారు అక్రమంగా ఆక్రమిస్తున్న పేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాలను, వారు ఇళ్లు కట్టుకున్నా సరే.. మన ప్రభుత్వం రాగానే అసలైన లబ్ధిదారులకు తిరిగి అప్పజెబుతామని భరోసానిచ్చారు. జగనన్న పాలనలో అర్హులందరికీ పార్టీలకతీతంగా పెన్షన్లు పంపిణీ చేస్తే, తెలుగుదేశం పాలనలో ప్రతినెల కోతలు పెట్టడం అలవాటుగా మారిందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పుట్టి (850 కేజీలు) ధాన్యం 25 వేల రూపాయలు పలికితే, నేడు 16 వేలకు పడిపోయిందని, రైతులు తీవ్రంగా నష్టపోతున్నా, ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లు చేపట్టకుండా, కేవలం మాటలకే పరిమితమైందన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలకు ఎదురయ్యే ప్రతి సమస్య పట్ల జగన్మోహన్ రెడ్డి స్పందించి.. ఎలా పోరాటం చేస్తున్నారో అదే స్ఫూర్తితో జిల్లాలో ఎదురయ్యే ప్రతి సమస్య పట్ల ప్రజలకు అండగా నిలిచి పోరాడుతామన్నారు. ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఎటువంటి కష్టం రానివ్వకుండా, నష్టం కలగకుండా అన్ని విధాలా అండగా నిలుస్తామన్నారు. కళ్యాణపురం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెన్నపూస లక్ష్మణరెడ్డి పార్థీవదేహానికి నివాళులర్పించడంతో పాటు, పొదలకూరు మండల కేంద్రంలో ఇటీవల మరణించిన విశ్రాంత ఉపాధ్యాయుడు నరసాపురం సుబ్బయ్య, బెల్లంకొండ ఆదిలక్ష్మమ్మల కుటుంబ సభ్యులను, వెంకటాచలం మండలం నిడిగుంటపాళెం గ్రామానికి చెందిన నెల్లూరు తులసిరామ్ లోక్‌నాథ్ సింగ్, చవటపాళెం గ్రామానికి చెందిన తాళ్లపాక నరసయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# రైతు రిజిస్ట్రీ ఉంటేనే రాయితీలు.. సంక్షేమ పథకాలు

## జిల్లా వ్యవసాయ శాఖ ఉన్నతాధికారిని సత్యవాణి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ప్రతి రైతుకు రైతు రిజిస్ట్రీ ఉంటేనే భవిష్యత్తులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సబ్సిడీలు సంక్షేమ పథకాలు చేతికి అందుతాయని ఈ విషయాన్ని రైతులు తెలుసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ ఉన్నతాధికారిని సత్యవాణి తెలిపారు. బుధవారం మండలంలోని పొట్టెంపాడు గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఏడీఏ సరోజ, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ జోత్స్న రాణి, వ్యవసాయ సహాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులకు పంట నమోదు, ఈ కేవైసీ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. దాన్యం కొనుగోలు సమయంలో ఈ విషయం చాలా అవసరం అన్నారు. ప్రతి రైతుకు ప్రతిష్టాత్మకంగా ఇస్తున్నటువంటి విశిష్ట గుర్తింపు సంఖ్యను గురించి తెలియజేసి రైతు దీన్ని పొందాలని పేర్కొన్నారు. ఈ యొక్క గుర్తింపు నెంబర్ ద్వారానే వ్యవసాయ శాఖలో వ్యవసాయ శాఖలో అమలు అవుతున్న పలు రకాలైనటువంటి సబ్సిడీలకి, రైతు భరోసా, పీఎం కిసాన్ వంటి పథకాలకు అర్హులవుతారని తెలియజేయడం జరిగింది. ఏడీఏ సరోజ మాట్లాడారు. వరిలో వ్యాపిస్తున్న ముఖ్యమైనటు వంటి తెగుళ్ల పురుగుల గురించి, ధాన్యం కొనుగోలు విధివిధానాలను వివరించడం జరిగింది. కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ ఫెయిర్



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో బుధవారం మెగా జాబ్ ఫెయిర్‌ను నిర్వహించారు. ఈ జాబ్ ఫెయిర్ ఎంఎన్‌సీ కంపెనీలు పాల్గొన్నాయి. ఈ మెగా జాబ్ ఫెయిర్‌లో కళాశాలకు సంబంధించిన డిగ్రీ పూర్తిచేసిన 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో ఉద్యోగాలకు ఎంపిక కాబడిన 26 మందికి నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణంలో అభినందన కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పి.జానకిరామ్ మాట్లాడుతూ.. తమ కళాశాలలో చేరిన విద్యార్థులకు ఉన్నతమైన విద్యతోపాటు కళాశాల విద్యార్థులకు, బయట వారికి ఉద్యోగ అవకాశాలను కల్పించడం మా బాధ్యతగా భావించి నిర్వహించడం మాకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ ప్రిన్సిపాల్ పీవీ రావు, మాట్లాడుతూ.. గతంలో కూడా ఎన్నో ఉద్యోగ అవకాశాలు కల్పించామని, ముందు ముందు ఇలాంటి ఉద్యోగ అవకాశాలు మరిన్ని ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్‌ఏఏసీ ప్రిన్సిపల్ డా.ఎం.రవికాంత్, మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం మా వంతు బాధ్యతగా చేయడం మాకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల ప్లేసెమెంట్ ఆఫీసర్ ఏ.మహేష్ ఉద్యోగాలు పొందిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో నియామక పత్రాలు పొందిన వారిని కళాశాల కంప్యూటర్ లెక్చరర్ కబీర్, ఫిజికల్ డైరెక్టర్ తిరుపాల్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పీవీ.సాయితేజ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని అభినందించారు.

# అన్ని మతాలను సమానంగా గౌరవించిన శివాజీ మహారాజ్

## నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** దేశంలో ముస్లిం దురాక్రమణను వ్యతిరేకించిన శివాజీ మహారాజ్ తన రాజ్యంలో అన్ని మతాలను సమానంగా గౌరవించారు. హిందూ సామ్రాజ్యం స్థాపించిన శివాజీ తమ రాజ్యంలో ముస్లిం మహిళలను తన సోదరీమణులుగా గౌరవించారని, శివాజీ జయంతి సందర్భంగా నెల్లూరు శివాజీ సెంటర్లో శివాజీ విగ్రహానికి నివాళులర్పించిన బీజేపీ నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ పేర్కొన్నారు. తిరుమల ఆలయ ప్రాంగణంలో సిబ్బందిపై బూతులు మాట్లాడిన టిటిడి సభ్యుడు పై చర్యలు తీసుకోవాలి. తిరుమల ఆలయ ప్రాంగణంలో తిట్ల దండకం ఎత్తుకున్న పాలకు మండల సభ్యులు నరేష్ కుమార్ లాంటి వారిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు పత్రిక ముఖంగా విజ్ఞప్తి చేస్తున్నానని బీజేపీ నేత మిడతల రమేష్ పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఉన్న చిరు ఉద్యోగి బాలాజీ పై బెంగళూరుకు చెందిన బోర్డు మెంబర్ నరేష్ కుమార్ అహంకారపూరితంగా బూతులతో తిట్టడాన్ని రమేష్ ఖండించారు. బోర్డు మెంబర్ అంటే సేవ చేసే బాధ్యతగా ప్రవర్తించకుండా అహంకారపురితంగా ఒక పదవిలాగా భావించే ఇలాంటి బోర్డు మెంబర్ల నిర్వాహకం మూలంగా తిరుమల పవిత్రతకు భంగం వాటిల్లుతుంది. అలాంటి వారిని నామినేట్ చేసిన రాష్ట్ర ప్రభుత్వం వారిపై ఏ చర్యలు తీసుకోవాలో చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ రమేష్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు నరాల సుబ్బారెడ్డి నీలి శెట్టి లక్ష్మణ రావు, అల్లి రవికుమార్ యాదవ్, రత్నం భవాని, అరవింద్, కళ్ళు భాస్కర్, మెంటా రామ మోహన్‌రావు బుధవారపూ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



# శివాజీకి ఘన నివాళులు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక బీజేపీ కార్యాలయంలో బుధవారం ఛత్రపతిశివాజీ జయంతి వేడు కలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మొగలల ఆగడాలను ఎద రించి హిందువుల మనోభావాలను కాపాడిన ఏకైక వ్యక్తి శివాజీ అన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నెల్లూరు వెంకటస్వామినాయడు, ఆవుల రోశయ్యయాదవ్, మోటపోతులు చెన్నయ్య, చల్లా సుబ్బరత్నం, దుగ్గయ్య, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సోమిరెడ్డి సహకారంతో గోశాల నిర్మించాం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సహకారంతో గోశాల నిర్మాణం చేశామని బ్రహ్మదేవి సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు ఏ.వెంకట విష్ణువర్ధన్ రావు శర్మ అన్నారు. బుధవారం లింగాయపాలెం గ్రామంలో ఆయన నిర్మించిన గోశాల సముదాయాన్ని గ్రామస్తుల సమక్షంలో ప్రారంభోత్సవం చేసి పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. తన స్థలంలో నిర్మించిన ఈ గోశాల నందు పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గోశాల నిర్మాణం చేశామని అన్నారు. నాణ్యత ప్రమాణాల పాటిస్తూ నిర్మాణం పూర్తి చేసినట్లు సాగునీటి సంఘం అధ్యక్షులు తెలియజేశారు. అనంతరం గ్రామస్తులకు భోజన సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ సైకిళ్ల దొంగ అరెస్ట్.. 4 బైక్‌లు స్వాధీనం



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని పలు ప్రాంతాల్లో మోటార్ సైకిళ్ల ను అపహరిస్తూ తప్పించుకుని తిరుగుతున్న ఓ దొంగను చిన్న బజార్ సీఐ కోటేశ్వరరావు అరెస్ట్ చేశారు. గురునాథం చిన్నబయ్య ను సిసిఎస్, తమ సిబ్బంది అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 4 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. ముద్దాయిని కోర్టులో హాజరు పరిచామన్నారు.

## పంచాయితీలో స్వచ్ఛత కార్యక్రమాన్ని చేపట్టాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్వచ్ఛాంధ్ర- స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రత పాటిం చాలని ఎంపీడీవో అప్పాజీ పేర్కొన్నారు. బుధవారం స్థానిక స్త్రీశక్తి భవనంలో పంచాయతీ, సచివాలయ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను సేకరించి సంపద కేంద్రాలకు తరలించాలన్నారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను వినియోగంలోకి తీసు కొచ్చి వర్మీ కంపోస్టు ఎరువును తయారు చేయాలన్నారు. సర్వేలు సకాలంలో పూర్తి చేయాలన్నారు. మార్చి ఆఖరి నాటికి పన్నులు నూరు శాతం వసూలు చేయాలన్నారు. అలాగే బీసీ ర్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల దరఖానుతలను పరిశీలించారు. రుణాలకు 322 మంది లబ్దిదారులు దరఖాస్తు చేసుకోగా 200 మంది హాజరైనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ కరీముల్లా, పంచాయతీ కార్యదర్శులు నాగూర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వాకా నరసింహ రెడ్డికి నివాళులు ఎమ్మెల్సీ పర్వతరెడ్డి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు బాలాజీ నగర్‌లో 14వ డివిజన్ వైసీపీ నాయకులు వాకా నరసింహారెడ్డి పెద్దకర్మకు బుధవారం వైఎస్ఆర్సిపి నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి హాజరై నరసింహారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి, చేసిన సేవలను చంద్రశేఖర్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సాకేష్ రెడ్డి, లక్ష్మీ రెడ్డి, గిరిధర్ రెడ్డి, సుబ్బారెడ్డి, శంకర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నగర డీఎస్పీ పి.సింధు ప్రియకు అభినందనలు



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో శుక్రవారం, నగర డీఎస్పీ ఛాంబర్ నందు ఇటీవల నెల్లూరు నగరానికి డీఎస్పీగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా నగర డీఎస్పీ పి.సింధుప్రియను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ మాట్లాడుతూ.. పీహెచ్‌పీలు ప్రాథమిక వైద్య చికిత్సలకే పరిమితం కాకుండా సమాజ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజలను చైతన్య పరుస్తుంటామని తెలిపారు. అనంతరం డీఎస్పీ సింధుప్రియ మాట్లాడుతూ.. సమాజంలో పీహెచ్‌పీ చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ పథకాలనే కాకుండా ప్రజల సమస్యలపై పీహెచ్‌పీలు కృషి చేయాలని ఆమె కోరారు. ప్రస్తుతం ఆన్‌లైన్ నేరాలు పెరిగిపోతున్నాయని, ముఖ్యంగా అమ్మాయిలు వివిధ ప్రలోభాలకు లొంగి జీవితాలను నాశనం చేసుకుంటారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ నేరాలు, బెట్టింగ్‌లు, మనీ స్కాంలు, బ్యాంకు మోసాలను, అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ముఖ్యంగా స్థానిక ప్రజలతో అవినాభావ సంబంధం ఉన్న పీఎంపీలు, ఆర్ఎంపీలు ముందుకు రావాలని ఆమె కోరారు. ఆన్‌లైన్ సమస్యలపై అవగాహన కల్పించేందుకు పోలీస్ శాఖ సిద్ధంగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పీహెచ్‌పీ నాయకులు షేక్ సత్తార్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, కే.రామరాఘవయ్య, ఎం.శ్రీధర్ రావు, బి.శంకర్రావు పాల్గొన్నారు.

# ఎస్‌బీఐ ఆధ్వర్యంలో పీహెచ్‌సీకి వైద్య పరికరాలు వితరణ




**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని మహమ్మదాపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ వైద్యసేవలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ (గూడూరు) జీ.అరుణ్ కుమార్, పొదలకూరు మేజర్ పీఎస్ రాజు అన్నారు. బుధవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సహకారముతో మండలంలోని మహమ్మదాపురం పీహెచ్సీకి హైడ్రాలిక్ బెడ్ కాట్-1, వీల్ చైర్స్-2, ఆపరేషన్ థియేటర్ టేబుల్-1, స్టాండింగ్ బీపీ ఆపరేటస్-1, నార్మల్ బెడ్ కాట్స్-2, రెండు లక్షలు రూపాయల విలువ చేసే అత్యాధునిక వైద్య పరికరాలు అందజేసి,వాటిని పీహెచ్‌సీ వైద్యులు డా.నరసింహరావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆర్.ఎం అరుణ్ కుమార్ మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులతో మహమ్మదాపురం పీహెచ్‌సీకి అత్యాధునిక పరికారాలను అందించిందని, వీటి ద్వారా ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయన్నారు. పేద ప్రజలు ఆరోగ్యకరంగా ఉన్నప్పుడే సమాజం బాగుంటుందన్నారు. దీనిలో తమ ఎస్ బీఐ సంస్థ, తాము భాగస్వామ్యం అయినందుకు సంతోషంగా ఉందన్నారు. ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ఎస్‌బీఐ ఆర్ఎంను, మేనేజర్‌ను సత్కరించారు. అనంతరం బ్యాంక్‌లో ఆర్ఎం చేతుల మీదుగా ఇద్దరు పేద మహిళలకు కుట్టు మిషన్లు అందించారు. ఈ కార్యక్రమంలో పొదలకూరు ఎస్‌బీఐ మేనేజర్ పీఎస్. రాజు, గూడూరు రీజనల్ హెచ్ఆర్ మేనేజర్ వివేక్, వైద్యాధికారులు డా వి.కావ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్‌సీసీ క్యాడెట్‌కు ఘనసన్మానం




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాలలో బీబీఏ రెండో సంవత్సరం చదువుతున్న చెన్నారెడ్డి నితిన్ 2(ఏ) ఈఎంఈ ఎన్‌సీసీ యూనిట్ నుంచి ఆర్మీ వింగ్‌లో రిపబ్లిక్ డే క్యాంపును విజయవంతంగా పూర్తి చేసుకొని వచ్చిన సందర్భంగా కళాశాలలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ ఆర్‌వి కృష్ణారెడ్డి డైరెక్టర్ రాణా ప్రమోద్‌రెడ్డి లెఫ్టినెంట్ కల్నల్ ఎన్.దినేష్ నితిన్ సన్మానించి అభినందించారు. అతి కష్టమైన ఆర్‌డీసీ క్యాంపును నితిన్ విజయవంతంగా పూర్తి చేసుకోవడం తమ కళాశాలకు ఎంతో గర్వకారణమని చైర్మన్ డాక్టర్ ఆర్‌వి కృష్ణారెడ్డి డైరెక్టర్ రాణా ప్రమోద్‌రెడ్డి తెలిపారు. భవిష్యత్తులో నితిన్ డిఫెన్స్‌లో ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డిన్లు రామాంజనేయులు రెడ్డి, సుధారాణి, ప్రిన్సిపల్ నాగయ్య, స్టాఫ్ నాయబ్, సుబేధార్ తివారి, ప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సబ్సిడీ రుణాల సర్టిఫికెట్‌ల పరిశీలన




**రాపూరు, మేజర్‌న్యూస్ :** బీసీ కార్పొరేషన్ 2024-25 ఆర్థిక సంవత్సరంకు బీసీ కులంలో, బలిజ, రెడ్డి, బ్రాహ్మణ, మేదర, కుమ్మరి, మొదలగు వారు దరఖాస్తు చేసుకుని ఉన్నవారు ఈనెల 21వ తేదీన ఉదయం 10 గంటలకు ఏపీజీబీ పెంచలకోన, కెనరా బ్యాంక్ రాపూరు, మధ్యాహ్నం ఏపీజీబీ రాపూర్, ఎస్‌బీఐ రాపూర్ వారి సర్వీస్ గ్రామాల వారితో ఇంటర్వ్యూలు నిర్వహించబడుననీ, కావున అందరూ తప్పక దరఖాస్తు చేసిన అందరూ హాజరు కావలసిందిగా ఎంపీడీఓ, భవానీ ఒక ప్రకటనలో కోరారు.

## రెడ్‌క్రాస్ సొసైటీకీ వాటర్ కూలర్ ఫ్రిజ్‌లు విరాళం



**నెల్లూరు మేజర్‌న్యూస్ :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖకు బుధవారం కీర్తిశేషులు బెజవాడ సుందర రామరెడ్డి జ్ఞాపకార్థంగా వారి కుమారుడు చిరంజీవి బెజవాడ సునీల్ రెడ్డి 45వేల రూపాయలు విలువ గల మూడు వాటర్ కూలర్ ఫ్రిజ్లను విరాళంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ బ్లడ్ సెంటర్ మోటివేటర్, రెడ్‌క్రాస్ మోర్గ్ కన్వీనర్ ఏ.సాయిరాం, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రి స్కూల్లో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం

**● కరస్పాండెంట్ చైతన్య కుమార్ రెడ్డి**



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని గాయత్రి స్కూల్‌లో బుధవారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పలు రకాల వంటకాలను, పండ్లు, మిఠాయిలను ప్రదర్శనలో వుంచారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ చైతన్య కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో స్నేహ భావం, ఐక్యమత్యంను పెంపొందించొచ్చన్నారు. విద్యార్థులు తెచ్చిన అనేక రకాల వంటకాలను ఒక చోట చేర్చి, వాటన్నింటిని విద్యార్థులందరికి పంచడం ద్వారా వాళ్లలో ఐక్యత భావం పెరుగుతుందన్నారు. అలాగే ఒక్కో వంటకం ప్రాముఖ్యత, పండ్ల వలన ఉపయోగాలు విద్యార్థులకు వివరించడం ద్వారా భవిష్యత్తులో వారు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు అలవర్చుకుంటారన్నారు. అలాగే తమ స్కూల్‌లో చదువుతోపాటు ప్రతి కల్చరల్ ప్రోగ్రామ్‌లను తప్పక నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రబాబు, ఏడుకొండలు, బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వ్యాధి నిరోధక టీకాలు జరిగే ప్రాంతం సందర్శన



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** సౌత్ మోపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బుధవారం హెల్త్ ఎడ్యుకేటర్ బి.అశోక్ ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ మండలంలోని వెల్లంటి సచివాలయంలో వ్యాధి నిరోధక టీకాలు జరిగే ప్రాంతాన్ని సందర్శించి, గర్భవతులు, టీకాలకు అర్హులైన పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు జరిగే తీరును పరిశీలించి ఆరోగ్య కార్యకర్త, ఆశా కార్యకర్తకు పలు సూచనలు చేయడం జరిగింది. సమాజంలో అర్హులైన పిల్లలు వ్యాధి నిరోధక టీకాలు వేసుకున్నందువలన పోలియో, క్షయ, కాలేయ వ్యాధుల నివారణ (హెపటైటిస్ బి), ధనుర్వాతం, కోరింత దగ్గు, కంఠవాతం, మెనింజైటీస్, న్యూమోనియా, మెదడువాపు జ్వరం, తట్టు పొంగు నివారణ (మీజిల్స్ రూబెల్లా), వ్యాధులు బారిన పడకుండా నియంత్రించ వచ్చును అని తెలియజేశారు. కార్యక్రమంలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ లేఖశ్రీ, ఆరోగ్య కార్యకర్త వి.విజయకుమారి, ఆశా కార్యకర్త పి.తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులు ప్రారంభం..

**ఆర్ అండ్ బి ఎస్ఈ గంగాధర**



**నెల్లూరు టౌన్, మేజర్‌న్యూస్ :** పొదలకూరు రోడ్డు పనులు ప్రారంభమైనట్లు ఆర్ అండ్ బి ఎస్ఈ ఎం.గంగాధర తెలిపారు. బుధవారం ఆర్ అండ్ బి ఎస్ఈ గంగాధర తన ఛాంబర్‌లో మేజర్‌న్యూస్‌తో మాట్లాడారు. ఆర్ అండ్ బికి సంబంధించిన పొదలకూరు రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజలకు అసౌకర్యం లేకుండా రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఆర్ అండ్ బికి సంబంధించిన పొదలకూరు రోడ్డు పనులు 7 కిలోమీటర్లు వరకు 5 కోట్ల 53 లక్షలతో జరుగుతున్నాయన్నారు. రోడ్డు పనులపై ఆర్ అండ్ బి ఎస్ఈ గంగాధర సంబంధిత ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడారు. ప్రజలకు అసౌకర్యం లేకుండా పనులు వెంటనే ప్రారంభించాలని సూచించారు. ఈ రోడ్డు పనులు సకాలంలో పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

# పోలీస్ వ్యవస్థను కించపరిచిన జగన్‌పై కేసు నమోదు చేయాలి

## ● నెల్లూరులో నుడా చైర్మన్ కోటంరెడ్డి డిమాండ్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జగన్మోహన్‌రెడ్డి త్వరలో జైలుకు వెళ్లడం ఖాయమని.. ఆ ఫ్రస్టేషన్‌లోనే పోలీసులపై ఆయన అనుచిత వ్యాఖ్యలు చేశారని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి అన్నారు. అరాచకాలకు, విధ్వంసాలకు జగన్మోహన్‌రెడ్డే బ్రాండ్ అంబాసిడర్ అని ఆయన వ్యాఖ్యానించారు. అధికారం పోయినా.. జగన్‌లో ఇంకా అహంకారం తగ్గలేదన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పోలీస్ వ్యవస్థపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న జగన్మోహన్‌రెడ్డి. అదే పోలీసులను అడ్డం పెట్టుకుని రఘురామ కృష్ణంరాజును కస్టడీలో చిత్రహింసలు పెట్టలేదా అని కోటంరెడ్డి ప్రశ్నించారు. పోలీసులను ఎలా వాడుకోవాలో, ప్రత్యర్ధులపై ఎలా అక్రమ కేసులు పెట్టించాలో జగన్ పాలనలో చూశామన్నారు. తాము ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఎప్పుడూ పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చెయ్యలేదన్నారు. పోలీస్ వ్యవస్థ పట్ల, ప్రజాస్వామ్యం పట్ల జగన్మోహన్ రెడ్డికి గౌవరం లేదన్నారు. పోలీసులపై ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలను సుమోటాగా స్వీకరించి.. జగన్‌పై కేసు నమోదు చెయ్యాలని కోటంరెడ్డి డిమాండ్ చేశారు. దళిత యువకుడు సత్యవర్ధన్‌ను కులంపేరుతో దూషించి, కిడ్నాప్ చేస్తే.. ఆ కేసులో కూడా అరెస్టు చెయ్యకూడదా అంటూ ప్రశ్నించారు. జైలు పక్షులిద్దరూ ఒకే గూటికి చేరినట్లు, వంశీని జగన్ పరామర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అధికారంలోకి వస్తామని జగన్ పగటి కలలు కంటున్నాడని, అధికారంలోకి కాదు.. జైలుకు వెళ్లడం ఖాయమని ఆయన అన్నారు. తల్లిని, చెల్లిని ఇంటి నుంచి గెంటేసిన జగన్మోహన్ రెడ్డికి రాష్ట ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. ఆయన బట్టలను ప్రజలు ఎప్పుడో విప్పేశారని, ఆయన పోలీసుల బట్టలు విప్పుతానని వ్యాఖ్యానించడం ఆయన రౌడీయిజానికి నిదర్శనమన్నారు.

### అసెంబ్లీ ప్రతిష్టను నాశనం చేశారు : నుడా చైర్మన్ కోటంరెడ్డి

దేవాలయం లాంటి అసెంబ్లీలో జిప్ విప్పడం, మహిళలను కించపరచడం చేసిన వారికే జైలే గతి అని కోటంరెడ్డి వ్యాఖ్యానించారు. రాజకీయ జీవితాన్ని ప్రసాదించిన చంద్రబాబుపై, ఆయన సతీమణిపై వంశీ చేసిన వ్యాఖ్యలను ఇంకా రాష్ట ప్రజలు మరిచిపోలేదన్నారు.. కొడాలి నానికి కూడా చిప్పకూడు తప్పదన్నారు. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే హక్కు జగన్మోహన్ రెడ్డికి లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నగర అదేక్షులు మామిడాల మధు, మాజీ కార్పొరేటర్ పిట్టి సత్య కువ్వరపు బాలాజీ, షైక్ జహీర్, మొయుద్దీన్, తంబీ సుజన్, షాహిద్, పిరిగల. నవీన్, వినుకుల సుధాకర్ టీడీపీ నాయకులు హాజరయ్యారు.

# ఘనంగా చత్రపతి శివాజీ 496వ జయంతి వేడుకలు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని స్థానిక వీఆర్‌సీ సెంటర్ నుండి గాంధీ బొమ్మ వరకు ఏబీవీపీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ట్రంకు రోడ్డు అనంతరం శివాజీ సెంటర్ నందు చత్రపతి శివాజీ మహారాజ్ 496వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ పలుమోర్చాల ఇన్‌చార్జ్ పి.సురేందర్ రెడ్డి ప్రారంభించారు. బుధవారం ఫిబ్రవరి 19వ తేదీ భారత మాత ముద్దుబిడ్డ మరాఠాయోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని తొలుత మారాట మిత్రమండలి ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులతో కలిసి మరాఠా సాంప్రదాయ పూజలు నిర్వహించారు. పి.సురేందర్ రెడ్డి గజమాలను శివాజీ విగ్రహానికి వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చత్రపతి శివాజీ మహారాజ్ పోరాటమే భారత స్వాతంత్ర సంగ్రామానికి స్ఫూర్తిదాయకమన్నారు. విదేశీ మూష్కరులు భారతదేశాన్ని కొల్లగొడుతుంటే తల్లి జిజియా భాయ్ తుల్జాపూర్ భవాని మాత ఆశీస్సులతో వీరోచితంగా ఎదుర్కొని వారికి సింహ స్వప్నంమయ్యారు. దేశంలో పలువురి రాజకీయ నాయకుల్లో ఇంకా విదేశీ భావజాలాలు మిగిలి ఉన్నాయనిపూర్తిగా వాటిని తుడిచిపెట్టేందుకు యువత శివాజీ మహారాజ్ ఆశయాలను, ఆదర్శాలను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. నాలుగేళ్లలో జరిగే ఆయన 500వ జయంతి అన్ని ప్రాంతాలలో ఘనంగా నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సిపారెడ్డి వంశీధర్‌రెడ్డి, మారాటమిత్ర మండలి అధ్యక్షులు దేవదాస్ జాదవ్, సందీప్ పాండురంగ, సంఘ సేవకులు ఎన్‌వి సుబ్బారావు, శివాజీ సెంటర్ ప్రముఖులు కేవి సుబ్రహ్మణ్యం, పి.సత్య నాగేశ్వరరావు, బిఎస్ రంగరాజన్, మధుసూదన్, బాలసుబ్రమణ్యం, హర్షవర్ధన్, పలువురు మారాట మిత్రమండలి కుటుంబ సభ్యులు శివాజీ అభిమానులు పాల్గొన్నారు.

# రెండవ రోజు అంగన్ వాడి టీచర్లకు శిక్షణా తరగతులు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలంలోని అంగన్వాడీ టీచర్లుకు రెండవ రోజు బుధవారం జ్ఞాన జ్యోతి మండల స్థాయి శిక్షణా తరగతులను, మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ శిక్షణా కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ మాట్లాడుతూ.. మూడు నుంచి ఐదు సంవత్సరాల పిల్లలలో మానసిక, శారీరిక అభివృద్ధిని పెంపొందించుటకు, వివిధ కృత్యాల ద్వారా ఆట పాటలతో ఎలా బోధించాలో తెలియజేశారు. ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడి కార్యకర్తలను కోరారు స్పెల్ వన్ స్పెల్ టులలో మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి పై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఐసీడీఎస్ సూపర్వైజర్లు తెలిపారు. మూడు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్లు పి.విజయలక్ష్మి, జి.కస్తూరి మండల రిసోర్స్ పర్సన్లు సుబ్బయ్య, జగదీష్, మండలంలోని అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# మర్రిపాడులో అంధత్వ నివారణ కార్యక్రమం



**మర్రిపాడు మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన మర్రిపాడులో జాతీయ అంధత్వం నివారణ కార్యక్రమామంలో భాగంగా కస్తూరిభా బాలికల విద్యాలయం నందు బుధవారం అర్హులని గుర్తించి వారికి డాక్టర్ ఏ.గోపీనాథ్ చేతుల మీదుగా కంటి అద్దములు ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. కళ్లపట్ల తగు జాగ్రత్తలు విద్యార్థులు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆహారంలో ఎక్కువ శాతం ఆకుకూరలు, పాలు, గుడ్లు ఎంతో శ్రేయస్కరమన్నారు. ఆకుకూరలు ఎక్కువ శాతం తీసుకోవడం వల్ల కంటి వ్యాధులు దూరం అవుతాయి అన్నారు. విద్యార్థులు పుస్తకాల పట్ల విద్యను అభ్యసిస్తున్నప్పుడు దూరాన్ని ఉపయోగించి చదువుకోవాలన్నారు. ప్రస్తుత సీజన్లో సెల్ ఫోన్లు వల్ల చాలామంది విద్యార్థులకు కంటి చూపు తగ్గి వ్యాధులు సంభవిస్తున్నాయని గుర్తు చేశారు. అందువలన విద్యార్థులు సెల్ఫోన్లకు అతిదూరంగా ఉండడం శ్రేయస్కరమన్నారు. కార్యక్రమంలో ఒప్తమలిక్ అసిస్టెంట్ కోటేశ్వరరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మర్రిపాడులో టీబి రహిత వారోత్సవాలు



**మర్రిపాడు మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన మర్రిపాడులో టీబీ రహిత అవగాహన వారోత్సవాలు సందర్భంగా మర్రిపాడు కస్తూర్బా బాలికల విద్యాలయం, జూనియర్ కాలేజీ నందు బుధవారం విద్యార్థులకి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి ప్రభుత్వ వైద్యాధికారి గోపీనాథ్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. విద్యార్థులు టీవీ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండి అటు తల్లిదండ్రులకు ఇటు గ్రామంలోని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. అలాగే విద్యార్థులు ఫస్ట్ల సమాజంలో ఉన్నటువంటి పరిస్థితులను అర్థం చేసుకుంటూ విద్యను అభ్యసించి ఉన్న స్థాయికి ఎదగాలని తెలియజేశారు. కార్యక్రమమంలో టీబీ ఆర్గనైజర్ బి.వెంకటేశ్వర్లు, ఎస్‌టీఎస్ వీ.మురళీ, ఎంపీహెచ్‌ఈఓ ఎన్.కొండారెడ్డి, ఎంపీహెచ్‌ఎస్ జగన్ మోహన్, ఎల్‌టీ జి.రత్నం పాల్గొన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన

# ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు సంతపేట రాఘవ కళ్యాణ మండపంలో జరిగిన వైసీపీ యువజన విభాగం నాయకులు దీపు సోదరుడు ఉదయ్ వివాహ వేడుకకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి బుధవారం హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు మజ్జిగ జయకృష్ణ రెడ్డి వైఎస్‌ఆర్సిపి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు, కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున ఇతర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# వీఎస్‌యూలో జాతీయ సదస్సు ప్రారంభం




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం, టూరిజం మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో, "సుస్థిర జీవనోపాధుల వైపు నూతన మార్గదర్శనలు గ్రామీణ వృత్తుల విభజనం" అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు వైభవంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ఐసీఎస్ఎస్ఆర్-ఎస్ ఆర్సీ, హైదరాబాద్‌తో కలిసి విశ్వవిద్యాలయం నిర్వహించింది. సదస్సు ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా ఆచార్య అల్లం శ్రీనివాస రావు వర్చువల్‌గా పాల్గొని, గ్రామీణ అభివృద్ధికి శాస్త్రీయ పరిశోధనలు ఎంతగానో ఉపకరిస్తాయని పేర్కొన్నారు. డా. కె.సునీత, విశ్వవిద్యాలయ ఇన్‌చార్జి రిజిస్ట్రార్, కొత్త అవకాశాలను అన్వేషించి గ్రామీణ అభివృద్ధిని దిశగా ఈ సదస్సు మేల్కొల్పాలని ఆకాంక్షించారు. ప్రొఫెసర్ సీహెచ్ విజయ, కళాశాల ప్రిన్సిపాల్, సుస్థిర మార్గాల ద్వారా గ్రామీణ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలి అని సూచించారు. ముఖ్య ఉపన్యాసకుడిగా హాజరైన డా. డి.రఘునాథ రావు గ్రామీణ ఆరోగ్యంపై, క్యాన్సర్ నివారణలో అవగాహన పెంచుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. డా ఎస్.మహేష్ పవన్, బెంగళూరు నుంచి విచ్చేసి, టెక్నాలజీ ద్వారా గ్రామీణ ఉపాధి అవకాశాలను పెంచే మార్గాలపై విలువైన విశ్లేషణ ఇచ్చారు.సదస్సు కన్వీనర్ డా. ఎం.త్యాగరాజు ఇతర అధ్యాపకులతో కలిసి అతిథులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కేవీఎస్ఎన్ జవహర్ బాబు, డా. కె.నీల మణికంఠ, ఎం.విక్రమ్ కుమార్, ఇతర అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంట్లో ఆత్మీయత.. ఆప్యాయత



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ పరిధిలోని కాకుపల్లి గ్రామంలో 37వ రోజు గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డితో కలిసి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాకుపల్లి గ్రామంలో పండుగ వాతావరణంలో సాగింది. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రజలు మనల్ని ఆదరించారు. నెల్లూరు రూరల్‌లో ఎక్కడా కూడా రాజకీయ కక్ష సాధింపు చర్యలు ఉండవు అని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై అపూర్వ స్పందన ఉందని తెలిపారు. ఎమ్మెల్యే అంటే ఎలా ఉండాలంటే మా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి లాగా ఉండాలి అనే సగర్వంగా చెప్పుకునేలా నాయకులు కార్యకర్తలతో కలిసి పని చేస్తామని తెలియజేశారు. ప్రతి ఇంటికి వెళ్లి వారితో ఏకాంతంగా మాట్లాడి వారి సమస్యలు వారి ఆకాంక్షలను నా తమ్ముడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలుసుకుంటాడని తెలియజేశారు. నెల్లూరు రూరల్ ప్రజలు గుండెల్లో పెట్టుకొని నన్ను మూడుసార్లు గెలిపించారు. మాపై ఇంకా బాధ్యత పెరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల స్థాయి నాయకులు, కాకుపల్లి గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాచలంలో గంజాయి రవాణా గుట్టురట్టు

## 174 కేజీలతో ముగ్గురు అరెస్ట్

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** గంజాయి అక్రమ రవాణాను పోలీసులు అడ్డుకుని, 174.290 కిలోగ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన వెంకటాచలం సత్రం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కేసు నమోదు చేసి ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. ఫిబ్రవరి 18, 2025న పోలీసులు రహస్య సమాచారాన్ని ఆధారంగా తీసుకుని జాతీయ రహదారి-16 హైవే సమీపంలో వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఆటో (ఏపీ.39.వీఏ.9012)ను ఆపి తనిఖీ చేయగా, 174.290 కేజీల గంజాయి బయటపడింది. వాహనంలో ప్రయాణిస్తున్న ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడ్డ గంజాయిని మండల తహసిల్దార్, జిల్లా మేజిస్ట్రేట్, ఉన్నత పోలీసు అధికారుల సమక్షంలో రికార్డ్ చేశారు. కేసును ఎన్‌డీపీఎస్ చట్టం 1985 సెక్షన్ 20(బీ)(ఐఐ)(బీ) ఆర్/డబ్ల్యూ 8 (సీ) కింద నమోదు చేశారు.ఈ అక్రమ గంజాయి రవాణా వెనుక పెద్ద ముఠా ఉన్న అవకాశాన్ని పోలీసులు పరిశీలిస్తున్నారు. నిందితులను కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుపై స్పందించిన డీఎస్పీ, "గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నాం. ఈ వ్యవహారంలో మరికొందరు వ్యక్తులు ఉన్నట్లు అనుమానిస్తున్నారు, త్వరలోనే వారి వివరాలు వెలుగులోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు.



# భారత్ ధర్మరాజు పార్టీ ఏర్పాటుకు కృషి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రజలకు సేవ చేసేందుకు భారత్ ధర్మరాజ్యం పార్టీ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు ఆత్మకూరు బాలచంద్రుడు తెలిపారు. బుధవారం నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో తాను ఆత్మకూరులో జన్మించానని, వ్యవసాయ నిమిత్తం తల్లిదండ్రులు కడప జిల్లా, చాపాడు మండలం, ఓబుల్‌రెడ్డి గ్రామంలో స్థిరపడినట్లు తెలిపారు. కాలక్రమమైన నెల్లూరు నగరంలో నివాసముంటున్నామని తెలిపారు. తాను ఆర్టీసీ కండక్టర్‌గా రిటైర్డ్ అయినట్లు తెలిపారు. తన జీవితంలో నిరుపేదల స్థితిగతులను ప్రత్యక్షంగా చూశానని అన్నారు. పేద ప్రజలు అభివృద్ధి చెందాలని, ముఖ్యంగా ఉన్నత విద్యతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రజా సంక్షేమం, ఉన్నత విద్యను అందించే దిశగా తాను భవిష్యత్తులో విధివిధానాలను రూపకల్పన చేసుకున్నానని తెలిపారు. పేదలకు నివాస కల్పన, వృద్ధాశ్రమాల, తదితర సేవా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తానని తెలిపారు. ప్రజలకు సేవ చేయాలని ముఖ్య ఉద్దేశముతో భారత్ ధర్మరాజ్యం పార్టీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

## జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేద్దాం..

### జనసేన మండల ప్రధాన కార్యదర్శి సింగమనేని అరవింద్ యాదవ్..



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ ఆవిర్భావ సభను మార్చి 14వ తేదీన పిఠాపురంలో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారని ఈ ఆవిర్భావ సభని జన సైనికులందరూ పాల్గొని విజయవంతం చేద్దామని జలదంకి మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి సింగమనేని అరవింద్ యాదవ్ పిలుపునిచ్చారు. పదేళ్ల పాటు ఎన్నో ఇబ్బందులు పడిన తర్వాత జనసేన పార్టీ చిరస్మరణీయమైన విజయాలను అందుకుందని అందుకే ఈ సారి ఆవిర్భావ వేడుకల్ని అత్యంత భారీగా నిర్వహించాలని పిఠాపురం అయితేనే సరైన వేదిక అనుకున్న పార్టీ పెద్దలు వేదికను ఎప్పుడో ఖరారు చేశారని తెలిపారు. పార్టీ ప్లీనరీతో పాటు ఆవిర్భావ సభను నిర్వహించే అవకాశం ఉందని వందకు వంద శాతం స్ట్రైక్ రేట్ సాధించిన పార్టీగా జనసేన పార్టీ రికార్డులకు ఎక్కిందని ఈ విజయాన్ని నెత్తికెక్కించుకోకుండా.. భవిష్యత్‌లో పార్టీని మరింతగా బలోపేతం చేసుకునేలా చేయడం, రాష్ట్ర పునర్ నిర్మాణంలో జనసేన పార్టీ పోషించే పాత్రతో పాటు.. సోషల్ మీడియా విషయంలో జనసైనికులు నిర్వర్తించాల్సిన బాధ్యతల విషయంపైనా ఈ వేదికగా దిశానిర్దేసం చేసే అవకాశం ఉందన్నారు. పవన్ కల్యాణ్ తన పార్టీ భవిష్యత్ విషయంలో క్యాడర్ ను దిశానిర్దేశం చేయనున్నారని ఈ సారి కీలక ప్రకటనలు ఉంటాయని గురిపెట్టిన లక్ష్యాన్ని అందుకునేలా సరైన దిశానిర్దేశం చేయనున్నారన్నారు.

## కొలహంగా కొనసాగిన శివాజీ జయంతి ర్యాలీ



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ఛత్రపతి శివాజి జన్మదిన వేడుకలు నెల్లూరు నగరంలో ఘనంగా బుధవారం జరిగాయి, వైఎంసీఏ ప్రాంగణం నుంచి ఊరేగింపుగా ప్రారంభం అయి ఏసీ మార్కెట్ వీఆర్‌సీ ట్రంకు రోడ్డు గాంధీ బొమ్మ సెంటర్ శివాజి సెంటర్ ఏసీ సెంటర్ కనక మహల్ మీదుగా యాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ బీజేపీ జనసేన ఆర్ఎస్ఎస్ హిందూ చైతన్య వేదిక నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ వేడుకల్లో ఇంతియాజ్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మరాఠ సామ్రాజ్య వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బుధవారం నిర్వహించిన ర్యాలీలో ఎస్.కె ఇంతియాజ్ పాల్గొనడం తనకు చాలా సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శివాజీ మహారాజ్ చెప్పిన మాటలు ఈ రోజుకి అందరికీ స్ఫూర్తిదాయకంగా ఉండడం చాలా గొప్ప విషయం. శివాజీ ఎప్పుడు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు.

## బుచ్చి కమీషనర్‌గా బాలకృష్ణ బాధ్యతలు స్వీకరణ



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డి పాళెం నగర పంచాయతి నూతన కమీషనర్ గా డి.బాలకృష్ణ పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన ఛైర్ పర్సన్ సుప్రజా మురళిని మర్యాదపూర్వకంగా కలిశారు. బుచ్చి పట్టణ అభివృద్ధికి సంబంధించిన ప్రాథమిక విషయాలపై ఆయన ఛైర్ పర్సన్ సుప్రజా మురళితో చర్చించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బెలూం మల్లారెడ్డి, కమీషనర్ డి.బాలకృష్ణకూడా ఛైర్ పర్సన్ ఛాంబార్‌లో వున్నారు.

# అగ్రిగోల్డ్ భూములలో కలప అక్రమ రవాణా ఆపాలి

**కావలి, మేజర్‌న్యూస్ :** అగ్రిగోల్డ్ భూములలో కలప అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే అగ్రిగోల్డ్ పరిరక్షణ కమిటీ సభ్యులపై దాడి చేసిన పి.శ్రీకాంత్ యాదవ్ అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం కావలి డీఎస్పీ పి.శ్రీధర్‌కి అగ్రిగోల్డ్ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం కనియంపాడు బాస్కరాపురం గ్రామాలలో అగ్రిగోల్డ్ భూములలో కోట్ల విలువ చేసే? జామాయిల్ తోటను యథేచ్ఛగా నరికి సోమ్ము చేసయకుంటున్నరని కొన్ని రోజులుగా జరుగుతున్న దోపిడిపై అదికారులు పట్టించుకోలేదన్నారు. సమాచరం తెలుసుకొన్న అగ్రిగోల్డ్ పరిరక్షణ కమీటి జిల్లా సభ్యులు అగ్రిగోల్డ్ భాధితులతో కలసి జనవరి 5వ తేదిన కనియంపాడు గ్రామంలో కొట్టి ఉన్న జామాయిల్ చేట్లను పరిశీలించి తహసిల్దారుకు పిర్యాదు చేశామని అన్నారు. ఉన్నతదికారులకు సమాచరం అందించమని రెవిన్యూ పోలీసు సీఐడీ అదికారులు మొక్కుబడిగా పరిశీలించి వెళ్ళారని తెలిపారు. 2014లో తెలుగుదేశం ప్రభుత్వం అగ్రిగోల్డ్ భూములు జప్తు చేసిందని అగ్రిగోల్డ్ భూములులలోకి ఎవరు ప్రవేశించకుండ బోర్డులు పెట్ధింది అన్నారు. వరికుంటపాడు అగ్రిగోల్డ్ భూములలో జామాయిల్,ఎర్ర చందనం, మామడి, ఇతర చేట్లు ఉన్నాయని జామాయిల్‌కు గిరాకి ఎక్కువగా పెరగటంతో ప్రభుత్వం పెట్టిన బోర్ధులు తొలగించి జామాయిల్ చేట్లను నరికి లారీలతో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని అన్నారు. అక్రమంగా జామాయిల్ కర్ర తరలిస్తుంటే అధికారులు నివారించలేదన్నారు. ఈనెల 18వ తేదీన అగ్రిగోల్డ్ అస్తుల పరిరక్షణ కమీటి సభ్యులు సిపిఐ రాష్ట్ర సహయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, వి.తిరుపతి రావు, టి.సుబ్రమణ్యం, యు.రామదాసుతో పాటు 60 మంది భాదితులు అగ్రిగొల్డ్ భూములను పరిశీలించిగా గతంలో కొట్టి ఉన్న జామాయిల్ కర్ర ఎత్తుకెళ్లి పోయారని జామాయిల్ కర్ర కొట్ధి అక్రమంగా తరలించవద్దు అని మంగళవారం అగ్రిగోల్డ్ అస్తుల పరిరక్షణ



కమీటి సభ్యులు భాదితులు వరికుంటపాడు తహసీల్దారు కార్యలయం ఎదుట అందోళ చేపట్టామని తెలిపారు. జనవరి 5వ తేదిన పిర్యాదు చేశామని ఇప్పటికి చర్యలు తీసుకోకపోవడం ఏమిటని అధికారులను ప్రశ్నించి తిరిగి అగ్రిగోల్డ్ పరిరక్షణ కమిటీ సభ్యులు, భాధితులు నెల్లూరుకు వస్తుండగా మార్గం మద్యలో పి.శ్రీకాంత్ యాదవ్ అనుచరులు విచక్షణ రహితంగా కొట్టి మరోసారి ఈ ప్రాంతానికి వస్తే చంపేస్తామని, బెదిరించారని తిరుపతరావుని చొక్కా పట్టుకుని కింద పడేశారని సమాచారం అందుకున్న ఎస్సై సంఘటన స్థలానికి వచ్చి నివారించడానికి ప్రయత్నించగా తగిన సిబ్బంది లేరని అగ్రిగోల్డ్ పరిరక్షణ సభ్యులను నెల్లూరు పంపించేశారని తెలిపారు. జామాయిల్ అక్రమ రవాణా అపాలని ప్రభుత్వ అస్తులను పరిరక్షించడానికి ప్రయత్నస్తున్న మా పై దౌర్జన్యం చేసిన పి.శ్రీకాంత్ యాదవ్, అతని అనుచరుపై తగిన చర్యలు తీసయకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ పరిరక్షణ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి వి.తిరుపతి రావు, సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, జిల్లా అద్యక్షులు ఎస్.శంకరయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి టి.సురేష్, జిల్లా ఉపాద్యక్షులు పి.కృష్ణయ్య, ఏం.రాదాకృష్ణ, సీపీఐ నాయకులు బలిజేపల్లి వేంకటేశ్వర్లు, దమ్ము దుర్గ బాబు, కె.నాగరాజు, సీపీఐ ఎం.నాయకులు తాళ్ళూరు మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మేకపాటి



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఏఎస్ పేట మండలంలో పలువురు వైఎస్సార్సీపీ నాయకుల కుటుంబాలను బుధవారం పరామర్శించారు. మండలంలోని హసనాపురం గ్రామంలో ఇటివల మృతి చెందిన రాజవోలు సొసైటి మాజీ చైర్మన్ కల్లూరు ప్రభాకర్ రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు. ప్రభాకర్‌రెడ్డి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని తామంతా ఉన్నామన్నారు అలాగే మండల కేంద్రమైన ఏఎస్ పేటలో వైఎస్సార్సీపీ నాయకుడు కొల్లా వెంకటేశ్వర్లు ఇటివల మృతి చెందారు. ఆయన కుటుంబసభ్యులు మాజీ ఎమ్మెల్యే మేకపాటి పరామర్శించారు. కొల్లా వెంకటేశ్వర్లు మృతికి గల కారణాలను ఆయన కుమారుడిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో వైఎస్సార్సీపీ నాయకులు తిప్పిరెడ్డి వెంకటేశ్వర్లు మాతృమూర్తి తిప్పిరెడ్డి మస్తానమ్మ మృతి చెందడంతో వారి కుటుంబసభ్యలను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయన వెంట వైఎస్సార్సీపీ నాయకులు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య మండల నాయకులు పులిమి వెంకట రమేష్ రెడ్డి అంబవరపు కోటిరెడ్డి సందాని రియాజ్ ఖాదర్ ముజీర్ వివిధ గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్

**కావలి, మేజర్‌న్యూస్ :** శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో కరస్పాండెంట్ అయ్యలరెడ్డి తల్లి దండ్రులతో విద్యా సదస్సు ఏర్పాటు చేశారు. 2024-25 విద్యా సంవత్సరంలో శ్రీసాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో జరిగిన విద్యా సంబంధిత, విద్యాపకేతర కార్యక్రమాలు పూర్తిగా వివరించారు. అధ్యాపకులం దరిని తల్లి దండ్రులకు పరిచయం చేసి వారి వారి సబ్జెక్టుల నైపుణ్యాన్ని గురించి తెలియజేశారు. ప్రతి క్లాస్ టీచర్స్‌ను వారి వారి గదులలో విద్యార్ధులతో ఉంచి అక్కడే వారి ప్రోగ్రెస్ రిపోర్ట్స్ ఇచ్చి తల్లిదండ్రులతో ఇష్టాగోష్టి నిర్వహించి ప్రత్యేక ఆకర్షణ క్లాసులలో ప్రోగ్రెస్ రిపోర్ట్స్ కార్యక్రమం అనంతరం తల్లిదండ్రులను అందరిని క్యాంపస్‌లో గల సెమినార్ హాల్‌లోకి ఆహ్వానించి మీటింగ్ కొనసాగించారు. కరస్పాండెంట్ అయ్యలరెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతంలో శ్రీ సాయి విద్యార్థుల ప్రతిభ ఏ పట్టణ స్థాయి విద్యార్థుల కంటే తక్కువ లేదని తెలియజేశారు. ఉదాహరణగా కొంతమంది విద్యార్థులతో చక్కగా ఇంగ్లీష్‌లో గ్రామీణ ప్రాంతాల్లో గ్రామాల గురించిన వివరణ, వారి వారి కుటుంబాల విశ్లేషణ, స్కూల్ క్యాంపస్ విశదీకరణ, ఉద్యార్థుల సెల్ఫ్ బయోడేటా వివరణలు విన్న తల్లి దండ్రులు ఎంతో సంతోషం వ్యక్తపరిచారు. రాబోయే కాలంలో ఇంగ్లీష్‌కు గల ప్రాధాన్యతను అయ్యలరెడ్డి వివరించి శ్రీసాయి ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు ఎటువంటి



లోపం నిజజీవితంలో లేకుండా చేయగలమని భరోసా కలుగజేశారు. తల్లి దండ్రుల మనోధైర్యాన్ని నింపారు. తల్లిదండ్రులు శ్రీ సాయి క్యాంపస్ చక్కగా ఉందని, చక్కని సెమినార్లో విద్యార్థులకు మంచి నీతి బోధ జరగడం చాలా మంచిదని కరస్పాండెంట్ అయ్యల రెడ్డిను అభినందించారు. ప్రారంభించిన తొలి సంవత్సరంలోనే స్కూల్ విద్యార్థుల తల్లి దండ్రుల మన్ననలు పొందడం శ్రీసాయి అధ్యాపక బృందం విద్యా నైపుణ్యాన్ని, విద్యా అధిపతిగా అయ్యలరెడ్డి గొప్పతనాన్ని తెలియజేస్తుంది. తల్లిదండ్రుల సలహాలను, సూచనలు స్వీకరించి వారి అందరికీ అభినందనలు తేలియజేశారు.

## పర్యావరణ అనుకూల పద్ధత్తులపై సమావేశం



**బుచ్చిరెడ్డిపాళెం, మేజర్‌న్యూస్ :** ఇంటర్నేషనల్ టెంపుల్ కన్వెన్షన్ ఎక్స్పో 2025 వేదికగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆలయ ప్రతినిధులు ఒకచోట చేర్చి, ఆధ్యాత్మిక సంప్రదాయాలను కాపాడుతూ ఆధునిక ఆలయ నిర్వహణపై జ్ఞానాన్ని, భవిష్యత్తులో దేవాలయాలు అభివృద్ధి చెందడానికి సహాయపడే వినూత్న పరిష్కారాలు, స్థిరమైన పద్ధతులు, సంప్రదాయం సాంకేతికతను కలిసే పరివర్తనాత్మక అనుభవం, డిజిటల్ మౌలిక సదుపాయాలు, ఆర్థిక నిర్వహణ, పర్యావరణ అనుకూల పద్ధతులపై తిరుపతిలో ఈనెల 17, 18, 19 తేదీలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రపంచవ్యాప్తంగా 1500కి పైగా దేవాలయాలలో జొన్నవాడ శ్రీ మల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానం కూడా పాల్గొనుట జరిగింది. ఈ సందర్భంగా సదస్సుకు విచ్చేసిన వారికి జొన్నవాడ ఆలయ చరిత్ర, భక్తులకు కల్పించు సౌకర్యాలు, శ్రీవార్లకు జరుగు ఆర్జిత సేవలు, అన్నప్రసాద వితరణ, వసతి గదులు తదితర సదుపాయములు గురించి వివరించుట జరిగింది.

## మాజీ ఎమ్మెల్యే మేకపాటిని కలిసిన చేజర్ల కన్వీనర్



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డిని నెల్లూరులోని మేకపాటి నివాసంలో చేజర్ల మండల నూతన కన్వీనర్‌గా నియమితులైన బోయళ్ల మాలకొండారెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందచేశారు. తనను మండల కన్వీనర్‌గా నియమించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండల కన్వీనర్‌గా బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని, మండలంలో వైఎస్సార్సీపీ మరింత బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు పీర్ల పార్థ సారథి, వైఎస్సార్సీపీ నాయకులు పోలంరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ముసునూరు 15వ వార్డులో నివాసముంటున దాసరి నరసయ్య ఏసీలు షార్ట్ సర్క్యూట్ వలన గృహం ప్రమాదానికి గురైంది. జనరేటర్ల రిపేర్ చేసుకునే దాసరి నరసయ్య ఈ అగ్ని ప్రమాదంతో సుమారు 17 సవర్లు బంగారం ఆరు లక్షల నగదు గృహపుకరణాలు నష్టపోయినట్లు తెలిపారు. అనంతరం అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందగా మంటలను అదుపు చేశారు. విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సంఘటన స్థలాన్ని చేరుకున్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటానని భరోసాను కల్పించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆధార్ స్పెషల్ క్యాంప్స్ సద్వినియోగం చేసుకోండి

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** నేటి నుండి 25వ తేదీ వరకు అనుమసముద్రంపేట మండలంలో ఆధార్ స్పెషల్ క్యాంప్స్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ప్రసన్నకుమారి పేర్కొన్నారు ఈ స్పెషల్ క్యాంప్స్ నందు 0 నుండి 6 సంవత్సరాలు పిల్లలకు కొత్తగా ఆధార్ కార్డు నమోదు చేయుట మరియు ఆధార్ కార్డు నందు ఏమైనా మార్పులు చేర్పులు ఉన్న యెడల ఈ క్యాంపు నందు చేయడం జరుగుతుందని ఎంపీడీవో ప్రసన్నకుమారి తెలిపారు 20వ తేదిన అనుమసముద్రం, గుడిపాడు, చిరమన, 21న ఏఎస్. పేట 1, 2, శ్రీకొలను, రాజవోలు 22న జమ్మవరం, కె.యం.కొండూరు, ఏఎస్. పేట 1, 2, 24న గుంపర్లపాడు, పెద్ద అబ్బీపురం, ఏ.యస్. పేట 1, 2, 25న కావలి యడవల్లి, చౌటభీమవరం, ఏఎస్. పేట 1, 2 గ్రామ సచివాలయాల నందు ఆధార్ స్పెషల్ క్యాంప్స్ నిర్వహించడం జరుగుతుందని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఎంపీడీవో తెలిపారు.

వైసీపీ అధికారంలోకి రాగానే..

# భూములు కోల్పోయిన వారికి న్యాయం చేస్తాం

## మాజీ మంత్రి కాకాణి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వారు అక్రమంగా ఆక్రమిస్తున్న పేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాలను, వారు ఇళ్లు కట్టుకున్న సరే!, మన ప్రభుత్వం రాగానే, అసలైన లబ్ధిదారులకు తిరిగి అప్పజెబుతామని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి భరోసానిచ్చారు. జగనన్న పాలనలో అర్హులందరికీ పార్టీలకతీతంగా పెన్షన్లు పంపిణీ చేస్తే, తెలుగుదేశం పాలనలో ప్రతినెల కోతలు పెట్టడం అలవాటుగా మారిందన్న కాకాణి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పుట్టి (850 కేజీలు) ధాన్యం 25వేల రూపాయలు పలికితే, నేడు 16వేలకు పడిపోయిందని రైతులు తీవ్రంగా నష్టపోతున్నా, ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లు చేపట్టకుండా, కేవలం మాటలకే పరిమితమైందన్న కాకాణి. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలకు ఎదురయ్యే ప్రతి సమస్య పట్ల జగన్మోహన్ రెడ్డి స్పందించి, ఎలా పోరాటం చేస్తున్నారో అదే స్ఫూర్తితో, జిల్లాలో ఎదురయ్యే ప్రతి సమస్య పట్ల ప్రజలకు అండగా నిలిచి పోరాడుతాం. ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఎటువంటి కష్టం రానివ్వకుండా, నష్టం కలగకుండా అన్ని విధాలా అండగా నిలుస్తామన్న కాకాణి. కళ్యాణపురం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యత్తపు లక్ష్మణ రెడ్డి పార్ధీవ దేహానికి నివాళులర్పించడంతోపాటు, పొదలకూరు మండల కేంద్రంలో ఇటీవల మరణించిన విశ్రాంత ఉపాధ్యాయుడు నరసాపురం సుబ్బయ్య, బెల్లంకొండ ఆదిలక్ష్మమ్మల కుటుంబసభ్యులను, వెంకటాచలం మండలం, నిడిగుంటపాళెం గ్రామానికి చెందిన నెల్లూరు తులసిరామ్ లోక్‌నాథ్ సింగ్, చవటపాళెం గ్రామానికి చెందిన తాళ్లపాక నరసయ్య కుటుంబ సభ్యులను మాజీ మంత్రి కాకాణి పరామర్శించారు.

# నగరం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోండి : కమిషనర్




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో పారిశుద్ధ్య పనుల నిర్వహణను చిత్తశుద్ధితో నిర్వహించి, నగర వ్యాప్తంగా పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా కృషి చేయాలని పారిశుద్ధ్య విభాగం అధికారులు, సిబ్బందిని కమిషనర్ సూర్యతేజ సూచించారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో పారిశుద్ధ్య విభాగంతో వారాంతపు సమీక్ష సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. బహిరంగ ప్రదేశాలలో వ్యర్ధాలు వేయకుండా నిరంతరం పర్యవేక్షించాలని, వేస్తున్న వారిని గుర్తించి జరిమానాలు విధించాలని సూచించారు. షాపులు, హోటల్లలో వాడేసిన మురుగు నీరు రోడ్లపై పారకుండా ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసుకోవాలని యజమానులకు సూచించాలన్నారు. ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేసి వారి స్థలాలను శుభ్రం చేసుకోవాలని తెలియజేయాల న్నారు. ఫ్లోర్ పాయింట్లను గుర్తించి అక్కడ వ్యర్ధాలు వేయకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ ఆదేశాల మేరకు నగర వ్యాప్తంగా పారిశుద్ధ నిర్వహణలో నెల రోజులలోగా మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రతి ఒక్క సిబ్బంది కృషి చేయాలని కమిషనర్ సూచించారు. చేపల మార్కెట్లు, మాంసం మార్కెట్లు, జంతువధ శాలల వద్ద ఉన్నత స్థాయి ప్రమాణాలను పాటించేలా నిరంతరం సిబ్బంది పర్యవేక్షించాలని తెలిపారు. పారిశుద్ధ్య విభాగానికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ 34 కోట్ల రూపాయలతో ప్రతి సచివాలయానికి రెండు వాహనాల చొప్పున 350 నూతన చెత్త సేకరణ వాహనాలను త్వరలో అందించనున్నామని తెలిపారు. వ్యర్ధాల తరలింపుకు వీలుగా 20 కంపాక్టర్లు, 12 పెద్ద కంపాక్టర్లు ప్రతిరోజు ఐదు ట్రిప్పులతో వ్యర్ధాలను తరలించేలా చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ తెలిపారు. ప్రతిరోజు ఉదయం 6గంటలకు మస్టర్ పాయింట్ల వద్ద చెత్త సేకరణ వాహనాలు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. రాత్రి పోగుపడిన వ్యర్ధాలను ఉదయం 6 గంటలకల్లా పూర్తిగా శుభ్రం చేసేలా ప్రణాళికలను రూపొందించుకొని వార్డు శానిటేషన్ సెక్రటరీలు పర్యవేక్షించాలని సూచించారు. కూరగాయల మార్కెట్లు, ఫ్రూట్ మార్కెట్ల వద్ద కుళ్ళిన, చెడిపోయిన వ్యర్ధాలు ఉండకుండా ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా ఉన్నత మున్సిపాలిటీల ఎంపికలో భాగంగా స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకుల కోసం పారిశుధ్య సిబ్బంది, సచివాలయం కార్యదర్శులు సమన్వయంతో నగరవ్యాప్తంగా ఓట్ ఫర్ వెబ్, ఓట్ ఫర్ క్యూఆర్ కోడ్ పోస్టర్లను ప్రచారం చేయాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ నందన్, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. చైతన్య, వెటర్నరీ డాక్టర్. మదన్మోహన్ శానిటేషన్ విభాగం అధికారులు, ఇన్స్‌పెక్టర్లు, వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగు ఉపాధ్యాయునికి అరుదైన పురస్కారం



**మర్రిపాడు మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని చుంచులూరు ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న మున్నెల్లి శివ శంకరయ్యను పిలోమ్ ట్రోఫి సొసైటీ ఆఫ్ ఇండియా వారు తెలుగు తేజం అనే జాతీయ పురస్కారంకు ఎంపిక చేసి, ఆ అవార్డును విజయ నగర సామ్రాజ్య అధినేత, తెలుగు వల్లభుడు, తెలుగు కవి,ఆంధ్ర భోజులైన శ్రీ కృష్ణ దేవరాయలు వారి 18వ తరం వారసులు రాజమాత గారైన శ్రీమతి లలితా రాణి శ్రీ రంగదేవరాయులు చేతుల మీదుగా కర్ణాటకలోని హంపి (ఆనెగొంది) నందలి రాజ మాత స్వగృహం నందు సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు అద్దంకి రాజ యోన ఆధ్వర్యంలో బుధవారం ప్రధానం చేసారు. వీరు రచించిన చారిత్రక గ్రంధాలు, తాళ పత్ర గ్రంథ పరిష్కారములకు, దారపు ప్రతిమలు తయారీ విధానానికి గాను అవార్డుతో సత్కరించినట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం శివ శంకరయ్య రాజ మాతకు తాను తయారుచేసిన శ్రీకృష్ణ దేవరాయలు దారపు ప్రతిమను అందించగా, ఆసక్తిగా తిలకించి తయారీ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. తమ పాఠశాల ఉపాధ్యాయుడికి అరుదైన గౌరవం లభించడం పట్ల చుంచులూరు గ్రామస్తులు, సహచర ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు.




సూర్య

## విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, వింజమూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాళెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9963827227


# కారుణ్య నియామకంలో పబ్లిక్ హెల్త్ వర్కర్‌గా విధుల కేటాయింపు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ పబ్లిక్ హెల్త్ వర్కర్‌గా పనిచేస్తూ మరణించిన బర్రె యేసు కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించే దిశగా కారుణ్య నియామకం ద్వారా అతని కుమారుడు బర్రె చిన్న కు 54 వ డివిజన్ నందు పబ్లిక్ హెల్త్ వర్కర్‌గా విధులను కేటాయిస్తూ కమిషనర్ ఎం.సూర్యతేజ ఉత్తర్వులు జారీ చేశారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో బుధవారం కారుణ్య నియామకం పత్రంను బర్రె చిన్న కమిషనర్ నుంచి అందుకున్నారు. విధుల నిర్వహణలో క్రమశిక్షణ ప్రదర్శిస్తూ, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. చైతన్య పాల్గొన్నారు.

# సబ్సిడీ బ్యాంకు రుణాలకు వెరిఫికేషన్



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** బ్యాంకుల ద్వారా ఉపాధి కల్పించే నిమిత్తంలో బ్యాంకు రుణాలు మంజూరు చేస్తున్న సందర్భంలో అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలంటూ ప్రభుత్వం సూచించగా ఈ మేరకు బ్యాంకు రుణాలకు వివిధ గ్రామాల లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద లబ్ధిదారుల పత్రాలను వెరిఫికేషన్ చేసే కార్యక్రమాన్ని బ్యాంక్ అధికారులు చేశారు. ఎంపీడీవో నాగమణి సమక్షంలో అధికారులు వెరిఫికేషన్ నిర్వహించారు. పెద్ద ఎత్తున దరఖాస్తుదారులు తమ వద్ద ఉన్న పత్రాలను తీసుకొని వెరిఫికేషన్‌కు రావడం జరిగింది. 246 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు బ్యాంక్ అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు ప్రశాంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేరారెడ్డిపల్లి హైస్కూల్లో టెన్త్ విద్యార్థులకు ప్రేరణ తరగతులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పేరారెడ్డిపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు విశ్రాంత ఉపాధ్యాయుడు, పాఠ్యాంశ నిపుణుడు, తెలుగు భారతిసేవాసమితి గౌరవ సలహాదారు వెలిశెట్టి నారాయణరావు ప్రేరణ తరగతులు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోమవరపు భాస్కరరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటుచేయగా సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు పార్లపల్లి నాగరాజారావు పర్యవేక్షించారు. నారాయణరావు పాఠ్యాంశాల్లో నిపుణులు కాగా ఆయన రిటైర్డ్ అయ్యాక అనేక ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులను పరిక్షలకు సమాయత్తంచేసేలా, పాఠ్యాంశాల్లో మెళుకువలు పాటించేలా, అధికమార్కులు సాధించేందుకు అవసరమైన బోధనగావిస్తుంటారు. పేరారెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో కూడా 10వతరగతి విద్యార్థులకు పాఠ్యాంశాల సారాంశాన్ని ఆయన వివరించి పరిక్షల్లో ప్రతిభ చూపేలా తరగతులు నిర్వహించారు. చదువు విలువను అనేక ఘట్టాలతో నారాయణరావు వివరించారు. చదువు=పరిపూర్ణమైన విషయ పరిజ్ఞానం విలువలతోకూడిన సంస్కారం సంస్కృతి అని నారాయణరావు వివరించారు. చదువుకి, అక్షరాస్యతకు గల తేడాను మంచి స్ఫూర్తిదాయకమైన నిజజీవితగాధలతో ఉదహరిస్తూ ఆయన వివరించారు. పరిక్షలకు సంసిద్ధతలో బాగంగా 600కు 600మార్కులు సాధించాలనే లక్ష్యంతో కష్టపడికాకుండా ఇష్టపడి చదవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. మోటివేషన్ తరగతులను నిర్వహించిన నారాయణరావును ప్రధానోపాధ్యాయుడు



సోమవరపు భాస్కరరెడ్డి, సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు పార్లపల్లి నాగరాజారావులు శాలువా, పుష్పగుచ్ఛంలతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు.

# ఖాతాదారులకు మెరుగైన సేవలు : కెనరా బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వరరావు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** కెనరా బ్యాంక్ ఖాతాదారులకు విరివిగా బ్యాంక్ రుణాలు అందిస్తు మెరుగైన సేవలు అందజేస్తున్నట్లు ఏఎస్‌పేట కెనరా బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వరరావు తెలిపారు. బుధవారం ఏఎస్పేటలో ఉన్న కెనరా బ్యాంక్ వద్ద నుండి దర్గా సెంటర్ వరకు ఖాతాదారులకు తమ బ్యాంకు అందిస్తున్న స్కీములు గురించి తెలియజేస్తూ తమ బ్యాంకు సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. మహిళా ఖాతాదారులకు కెనరా ఏంజెల్ అనే ఖాతాను నూతనంగా ప్రారంభించింది అన్నారు. ఈ స్కీం ద్వారా క్యాన్సర్ చికిత్సల కోసం మహిళలకు తగిన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అలాగే మా బ్యాంక్ ఖాతాదారులకు వ్యవసాయం, హౌసింగ్, విద్యా రుణాలు, సులభంగా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని తమ బ్యాంకు ఖాతాదారులు సద్వినియోగం చేసుకొని తమ వ్యాపారం అభివృద్ధి సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఆఫీసర్ వైవి రావు, నెల్లూరు ఆర్వో, రవికుమార్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్ఆర్‌పల్లి పార్కును బాగుచేయాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని ఎల్ఆర్ పల్లిలో ఉన్న ఎస్ఎంకె పార్కును బాగుచేయాలని సిపిఎం నాయకులు బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, కమీషనర్ సి.గంగా ప్రసాద్‌లకు వినతిపత్రాలు అందజేశారు. అనాదిగా ఈ పార్కులో చిన్నారులు, యువత ఆటలాడుకుంటుండేవారని, వయోవృద్ధులు వాకింగ్ చేస్తుండేవారని వారు పేర్కొన్నారు. కొంతకాలంగా ఈ పార్కు ముళ్ళచెట్లతో నిండుకొని నిరుపయోగంగా ఉందని వారు వివరించారు. ఆర్డీవో, తహశిల్దారు, ఎంపివో కార్యాలయాలు, ఉన్నత, ప్రాధమిక పాఠశాల, కోర్టు, పోలీస్‌స్టేషన్, సిఐ కార్యాలయం, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, సబ్‌ట్రెజరి తదితర కార్యాలయాల మద్య ఉన్న ఈపార్కు కంపచెట్లతో నిండుకొని నిరుపయోగంగా ఉండడం బాధాకరంగా ఉందని, వెంటనే బాగుచేయాలని,



అలా చేయకుండా ప్రజాందోళనకు దిగుతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిపిఎం అధ్యక్షుడు కె.డేవిడ్‌రాజు, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సందాని, రైతుసంఘ అధ్యక్షుడు పి.కృష్ణమోహన్, పలువురు సిపిఎం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులకు అప్రెంటీస్‌షిప్ అవకాశం

**● మెప్మా టీఎంసీ మాధవి**



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** డిగ్రీ ఉత్తీర్ణులైన వారికి నేషనల్ అప్రెటీస్‌షిప్‌స్కామ్ (ఎన్ఏటిఎస్), నేషనల్ అప్రెంటీస్‌ప్రమోషన్ స్కీమ్(ఎన్ఏపిఎస్) ద్వారా ఏడాది పాటు అప్రెంటీస్‌షిప్‌కు మెప్మా ఒప్పందం కుదుర్చుకున్నదని ఆత్మకూరు మెప్మా టిఎంసి జి.మాదవి పేర్కొన్నారు. అర్హులైన వారు ఈకార్యక్రమానికి నమోదు చేసుకోవాలని ఆమె కోరారు. నమోదు చేసుకున్న అభ్యర్థులకు ఎన్ఏటిఎస్ ద్వారా ఒక సంవత్సరం పాటు నెలకు 4500రూపాయల స్టైఫండ్ లభిస్తుందన్నారు. ఈ ఏడాదికి ఆమొత్తం 54వేల రూపాయలు కాగా సేవాచార్జీలు 1000 రూపాయల వంతున ఏడాదికి 12వేల రూపాయలు చెల్లించాలన్నారు. అప్రెంటీస్‌లు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (ఇడిపి), ఎంప్లాయబిలిటిస్కిల్స్, ఇంగ్లీష్‌స్కిల్స్ మరియు లైఫ్ స్కిల్స్‌లో 150గంటలపాటు వర్చువల్ శిక్షణ పొందుతారన్నారు. విజయవంతమైన అభ్యర్థులు ఎన్ఎస్‌డిఎస్, విద్యామంత్రిత్వశాఖ నుండి సర్టిఫికేట్ అందుకుంటారన్నారు. అది వారి ఉద్యోగావకాశాలను పెంచుతుందని మాధవి పేర్కొన్నారు. 2021 తరువాత రెగ్యులర్ పద్ధతిలో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులైనవారు అర్హులని, అభ్యర్థులు స్వయంసహాయకసంఘాల కుటుంబాలకు చెందినవారుగా ఉండాలని ఆమె వివరించారు. తగిన డాక్యుమెంట్లతో అర్హులు తమ పేర్లను నమోదుచేసుకోవాలని మాధవి కోరారు.

# రుణదరఖాస్తుదారుల పరిశీలన పూర్తి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలపరిషత్ కార్యాలయంలో బుధవారం వివిద కార్పోరేషన్లద్వారా సబ్సిడి రుణాలకు దరఖాస్తులు చేసిన వారి సర్టిఫికేట్లను పరిశీలినగావించారు. ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్, కార్యాలయ సిబ్బంది, బ్యాంకుల మేనేజర్లు, ప్రతినిధులు సంయుక్తంగా దరఖాస్తుదారుల రికార్డులను పరిశీలించారు. రుణాలకోసం 200మంది దరఖాస్తులు చేసుకోగా 165మంది హాజరయ్యారని ఎండివో ఐజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో స్తానిక స్టేట్‌బ్యాంక్ (ఏడిబి), స్టేట్‌బ్యాంక్‌టౌన్‌బ్రాంచ్, బ్యాంక్‌ఆఫ్‌ఇండియా, యూనియన్ బ్యాంక్, కెనరాబ్యాంక్‌ల మేనేజర్లు, మండలపరిషత్ పాలనాధికారి కె.శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సమన్వయాధికారిణి టి.పద్మజ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 8 బాలికల గురుకుల పాఠశాలల్లో 5వ తరగతికి, ఆరు కళాశాలల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరేందుకు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె చెప్పారు. చక్కని వసతులతో నాణ్యమైన విద్యను ఆంగ్ల మాధ్యమంలో బోధించనన్ను ఈ పాఠశాలలు, కళాశాలల్లో కేవలం బాలికలకు మాత్రమే ప్రవేశాలు వుంటాయని ఆమె చెప్పారు. జిల్లాలోని పెద్దపవని, ముత్తుకూరు, బుచ్చిరెడ్డిపాలెం, సర్వేపల్లి, సంగం, రాపూరు, బోగోలు, ఆదూరుపల్లి గురుకుల విద్యాలయాల్లో ఈ ప్రవేశాలు నిర్వహించనున్నట్లు ఆమె చెప్పారు. దరుఖాస్తులను మార్చి 6వ తేదీలోగా website: https://apbragcet.apcfss.in ఆన్‌లైన్‌లో సమర్పించాలని ఆమె సూచించారు. 5వ తరగతి ప్రవేశపరీక్ష ఏప్రిల్ 6వ తేదీ ఉదయం 10 నుంచి 12 గంటలవరకు, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశపరీక్ష ఏప్రిల్ 6వ తేదీ మధ్యాహ్నం 2 నుంచి 4.30 గంటలవరకు నిర్వహించనున్నట్లు ఆమె చెప్పారు. ఐఐటి, నీట్ ఉమ్మడి ప్రవేశపరీక్ష తేది ఏప్రిల్ 20వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకు నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఈ ఎంపికలు నిర్వహిస్తామని ఆమె చెప్పారు.

## రేపు లంకా దివాకర్ రాక

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఇరవై సూత్రాల ఆర్థిక కార్యక్రమం చైర్మన్ లంకా దినకర్ ఈనెల 20వ తేదీ నెల్లూరు కు చేరుకుని రాత్రి బస చేస్తారు. 21వ తేదీ జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. అనంతరం మీడియాతో మాట్లాడతారు. మాల సంక్షేమ ఆర్థిక సహకార సంస్థ చైర్మన్ డా.పెదపూడి విజయ కుమార్ 21వ తేదీ నెల్లూరుకు చేరుకుని రాత్రి బస చేస్తారు. 22వ తేదీ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి అనంతరం మీడియాతో మాట్లాడతారు. జిల్లా కలెక్టర్‌ను కలుసు కుంటారు. రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ సిసోడియా 21వ తేది నెల్లూరు జిల్లాకు రానున్నారు.

## గురుకుల పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలి

**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం బిట్రగుంట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 2025-2026 సంవత్సరం ఐదవ తరగతి చదువుకు దరఖాస్తు చేసుకునేందుకు ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పద్మావతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆంగ్లంలో 2025-2026 సంవత్సరం ఐదవ తరగతి చదువుకునేందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల చదువుకునేందుకు ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి ఏప్రిల్ 6వ తేదీన ఉదయం 10 గటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యార్థులకు ప్రవేశపరీక్షనిర్వహించబడుతుందని తెలిపారు. విద్యార్థినీలు మూడవ తరగతి నాలుగో తరగతి ప్రభుత్వం గుర్తింపు పొందిన పాఠశాలలో చదివి ఉండాలని విద్యార్థిని తండ్రి తలసరి ఆదాయం సంవత్సరానికి లక్ష రూపాయలు ఉండాలని, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 1-9-2012 సంవత్సరం 31-8-2016 సంవత్సరం లోపల జన్మించి ఉండాలని, ఎసీ, బీసీ, హెచ్‌సి కేటగిరికి చెందినవారు. 1-9-2014 సంవత్సరం 31-8-2016 సంవత్సరంలో జన్మించిన బాలికలకు మాత్రమే ప్రవేశం ఉంటుందని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వం గురుకుల పాఠశాలలో క్వాలిఫైడ్ అయిన బీఈడీ టీచర్లచే ఆంగ్ల విద్యాబోధన అందిస్తుందని, ఈ అవకాశాన్ని పేద మధ్యతరగతి కుటుంబం వారు ఉపయోగించుకోవాలని తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే మేకపాటి పర్యటన నేడే



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు, అనంతసాగరం మండలాల్లో గురువారం స్తానిక మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పర్యటించనున్నారని ఆయన కార్యాలయ ప్రతినిధులు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం 4గంటలకు అనంతసాగరం మండలం రేవూరులో ఇటీవల వివాహం జరిగిన పాలపాటి నాగార్జునరెడ్డి కుమారుడిని ఆయన ఆశీర్వదిస్తారని, 4.30గంటలకు బిజఅగ్రహారంలో నూతన శ్రీ సీతారామలక్ష్మణ ఆలయంలో ప్రత్యేక పూజల్లో విక్రమ్‌రెడ్డి పాల్గొంటారన్నారు. సాయంత్రం 5గంటలకు ఆత్మకూరు మండలంలో కరటంపాడులో ఇటీవల మృతిచెందిన ఎంపిటిసి మెంబర్ ఖాసిమ్‌సాహెబ్, వాలెంటీర్ ఖాజారసూల్ కుటుంబాలను పరామర్శిస్తారని, సాయంత్రం 6గంటలకు ఆత్మకూరు పట్టణంలోని డాక్టర్ ఎస్ఆర్‌జె డిగ్రీకాలేజి ఆవరణలో జరుగుతున్న ఎంజిఆర్ మెమోరియల్ షటిల్‌పోటీల్లో విజేతలకు బహుమతీ ప్రధాన కార్యక్రమంలో మేకపాటి విక్రమ్‌రెడ్డి పాల్గొంటారని వారు పేర్కొన్నారు.